www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి


మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -197 ఆదివారం19 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## గ్లోబల్ మార్కెట్‌కు
# భారత్ సవాల్..
### స్వదేశీ చిప్‌ను ప్రదర్శించిన అశ్విని వైష్ణవ్



- ఢిల్లీలో ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో మాట్లాడిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- స్వదేశీయంగా తయారైన సెమీకండక్టర్ వేఫర్‌ను సభలో ప్రదర్శన
- భారతదేశ డేటా దేశ సరిహద్దుల లోపలే ఉండాలని స్పష్టీకరణ
- అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేస్తున్న భారత్
- ప్రపంచ చిప్ డిజైనర్లలో 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారని వెల్లడి

ఢిల్లీ **అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో మిగతా 2లో...

## భారత్-పాక్ సరిహద్దుల్లో బండి సంజయ్ పర్యటన..
### పంజాబ్ వరద బాధితులకు హామీ

**అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
పంజాబ్ రాష్ట్రంలో వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటించారు. పాకిస్థాన్ సరిహద్దుల్లోని గురుదాస్‌పూర్ జిల్లా నంగ్లీతో పాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. పంజాబ్‌లో భారీ వర్షాలు, వరదల కారణంగా 2 వేలకు పైగా గ్రామాలు నీట మునిగాయి. దమిగతా 2లో...






## తల్లిదండ్రులను పట్టించుకోని
# ఉద్యోగులపై చర్యలు
### త్వరలోనే చట్టం తీసుకుని వచ్చి వారిని ఆదుకుంటాం

**ఉద్యోగుల జీతాల్లో కోత విధించి తల్లిదండ్రులకు అందచేస్తాం**

**త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి**

**గ్రూప్-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,**అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మిగతా 2లో...




## ఎపి ఉద్యోగులకు దీపావళి కానుక

**పెండింగ్‌లో ఒక డిఎ ఇవ్వడానికి అంగీకారం**

**ఉద్యోగాల సంఘాల నేతలతో భేటీలో చంద్రబాబు**

**గత ప్రభుత్వం అన్నీ పెండింగ్‌లో పెట్టిందని విమర్శ**



అమరావతి,**అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం సమావేశమయ్యారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. నవంబరు ఒకటిన వారి ఖతాల్లో జమ చేస్తాం. ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.160 కోట్ల అదనపు భారం పడుతుంది. మిగతా 2లో...

## తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు...
### భారీగా పెరిగిన ప్రభుత్వ పీజీ సీట్లు

**ప్రభుత్వ పీజీ వైద్య కళాశాలల్లో 102 ఎండీ సీట్ల పెంపు**

**ఆమోదం తెలుపుతూ జాబితా విడుదల చేసిన ఎన్ఎంసీ**

**మొత్తం 1376కు చేరిన ప్రభుత్వ పీజీ సీట్ల సంఖ్య**

**అత్యధికంగా హైదరాబాద్ ఈఎస్ఐ లో 23 సీట్ల పెంపు**

**ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్ వంటి కీలక విభాగాల్లో పెరిగిన సీట్లు**

**మరో 50 డీఎన్‌బీ సీట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు**


2లో.

## భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్
### ఆఫ్ఘన్‌తో సంబంధాలు తెంచుకుంటున్నట్లు పాక్ ప్రకటన

**భారత్‌కు ఆఫ్ఘనిస్థాన్ తొత్తుగా మారిందన్న పాక్ రక్షణ మంత్రి**

**పాక్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశం**

**సరిహద్దు ఘర్షణలు, వైమానిక దాడుల నేపథ్యంలో ముదిరిన వివాదం**

ఢిల్లీ**అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఆఫ్ఘనిస్థాన్‌తో ఇకపై ఎలాంటి సంబంధాలు కొనసాగించబోమని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన ప్రకటన చేశారు. కాబూల్ ప్రభుత్వం.. భారత్, తెహ్రీక్-ఇ-తాలిబన్ మిగతా 2లో...



# బిసి బంద్ విజయవంతం



**ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన**

**బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు**

**బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది**

**బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు**

హైదరాబాద్,**అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. మిగతా 2లో...



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

**అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు**

**మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్**


2లో.

## సొంత నిర్ణయాలను
# పక్కన పెట్టండి

**ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి**

**విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి**

**అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన**


2లో.

# తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు..

## భారీగా పెరిగిన ప్రభుత్వ పీజీ సీట్లు



**ఢిల్లీఅక్టోబర్ 18(ప్రజావినికిడి)**
తెలంగాణలో పోస్ట్-గ్రాడ్యుయేట్ (పీజీ) వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) శుభవార్త అందించింది. రాష్ట్రంలోని 9 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా 102 ఎండీ సీట్లను పెంచుతూ శుక్రవారం కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ కళాశాలల్లో మొత్తం పీజీ సీట్ల సంఖ్య 1,274 నుంచి 1,376కు పెరిగింది. ఇది వైద్య విద్య ఆశావహులకు గొప్ప అవకాశంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.
తాజాగా పెరిగిన సీట్లలో హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి కళాశాలకు అత్యధికంగా 23 సీట్లు కేటాయించారు. ఆ తర్వాత నల్గొండ వైద్య కళాశాలకు 19, రామగుండం, సూర్యాపేట కళాశాలలకు చెరో 16 సీట్లు లభించాయి. నిజామాబాద్, సిద్దిపేటలలో ఎనిమిది చొప్పున, ఉస్మానియా, నిమ్స్, మహబూబ్‌నగర్‌లలో నాలుగేసి చొప్పున సీట్లు పెరిగాయి. మొత్తం 16 ఎండీ కోర్సుల్లో ఈ సీట్ల పెంపు జరిగింది. ముఖ్యంగా ఆర్థోపెడిక్స్‌లో 16, పీడియాట్రిక్స్‌లో 14, అనస్థీషియాలో 12, గైనకాలజీలో 10 సీట్లు పెరిగాయి. ఉస్మానియా ఆసుపత్రిలో కొత్తగా ఎండీ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 4 సీట్లకు అనుమతి లభించింది.
రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను బలోపేతం చేసేందుకు మరిన్ని చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా, ఈ ఏడాది మరో 50 డీఎన్‌బీ (డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్) పీజీ సీట్లను ఏర్పాటు చేయడానికి కసరత్తు ప్రారంభించింది. భద్రాచలం, గజ్వేల్, కింగ్‌కోఠి, మిర్యాలగూడ, పెద్దపల్లి ఏరియా ఆసుపత్రుల్లో రేడియాలజీ, జనరల్ మెడిసిన్ వంటి కీలక విభాగాల్లో ఈ సీట్లను తీసుకురావాలని వైద్య ఆరోగ్య శాఖ భావిస్తోంది.ఇదే క్రమంలో, వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో సూపర్ స్పెషాలిటీ (డీఎం) సీట్ల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఎన్ఎంసీకి పంపినట్లు తెలిసింది. వీటికి త్వరలోనే అనుమతి లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరతను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది.

# గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

(మొదటి పేజి తరువాయి)
ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం" అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. "ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయి" అని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.
అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి. మన దేశంలోని ప్రతిభావంతులకు ఇక్కడే అవకాశాలు లభించేలా చూడాలి" అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి సంబంధించిన డేటా భౌగోళికంగా దేశ సరిహద్దుల్లోపలే ఉండాలని ఆయన గట్టిగా చెప్పారు. డిజిటల్ క్రెడిట్, వేగవంతమైన మొబైల్ డేటా, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్) వంటివి భారతదేశ డిజిటల్ వృద్ధి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అశ్విని వైష్ణవ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# బిసి బంద్ విజయవంతం

(మొదటి పేజి తరువాయి)
ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరనస చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణెళిశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్
నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

**ఢిల్లీఅక్టోబర్ 18(ప్రజావినికిడి)**
ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది
దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్ల పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలను కుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్థవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.

# ఏపీ అభివృద్ధి అజెండాగా..
# మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

(మొదటి పేజి తరువాయి)
ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం, తమ 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్'లో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేశ్ ను ఆహ్వానించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవలే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.
ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రధానంగా రెండు కీలక అంశాలపై దృష్టి సారించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. దీంతోపాటు అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాలను సందర్శించి, అధునాతన విద్యావిధానాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అధ్యయనం చేయనున్నారు.పర్యటనలో భాగంగా లోకేశ్ ఆస్ట్రేలియాలోని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమావేశమవుతారు. స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్, ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంతివోంగ్, విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్ వంటి ప్రముఖులతో భేటీ కానున్నారు. అలాగే, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు.వీటితో పాటు యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వంటి ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పర్యటనలో దృష్టి సారించనున్నారు. ఏపీలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై అక్కడి ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో చర్చలు జరపడంతో పాటు మెల్‌బోర్న్, విక్టోరియా క్రికెట్ మైదానాలను పరిశీలిస్తారు. ఈ నెల 19న సిడ్నీలో జరిగే తెలుగు ప్రవాసుల సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు. 24వ తేదీ రాత్రికి తన పర్యటన ముగించుకుని, 25న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

## అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

హైదరాబాద్,**అక్టోబర్ 18(ప్రజావినికిడి)** సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

# భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

(మొదటి పేజి తరువాయి)
పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాద సంస్థతో కలిసి తమ దేశంపై కుట్ర పన్నుతోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లందరూ తక్షణమే తమ స్వదేశానికి తిరిగి వెళ్లాలని ఆయన ఆదేశించారు.ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. ఇటీవల తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ భారత్‌లో ఆరు రోజుల పాటు పర్యటించిన నేపథ్యంలో పాక్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఇరు దేశాల మధ్య 48 గంటల కాల్పుల విరమణ ముగిసిన వెంటనే పాక్ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరు దేశాల ప్రతినిధులు ఖతార్‌లోని దోహాలో సమావేశం కానున్న నేపథ్యంలో కాల్పుల విరమణను పొడిగించినట్లు తెలుస్తోంది.

# ఎపి ఉద్యోగులకు దీపావళి కానుక

(మొదటి పేజి తరువాయి)
పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్ మెంట్ ఇస్తాం. 60 రోజుల్లోపు ఉద్యోగుల మెడిక్లెయిమ్ సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉంది.. అది కూడా క్లియర్ చేస్తాం అని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన భాగస్వామ్యులు అని, అందుకే వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే ప్రయత్నంచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనేక స్ట్రక్చరల్ చేంజెస్ వచ్చాయి.. కొన్నింటిని సరిదిద్దే సమయంలో ప్రభుత్వం మారడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.. మొత్తం 7 వేల కోట్ల రూపాయల డిఏ పెండింగ్ లో ఉంది.. సరెండర్ లీవ్ కు రూ. 830 కోట్లు బకాయిలు ఉన్నాయి.. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలలు పట్టింది.. ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివృద్ధి లో ప్రధాన భాగస్వాములు.. ఉద్యోగులు ఎక్కువ వచ్చారు ఆదాయం తగ్గింది.. ఉద్యోగులకు రూ. 34 వేల కోట్లు బకాయిలు ఉన్నాయి.. 4 డీఏలు పెండింగ్ ఉన్నాయి.. రూ. 7000 కోట్ల రూపాయలు డీఏ బకాయిలు వచ్చాయి.. రాష్ట్రాలు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంచి ఆదాయాలు పెంచుకుంటే మన వద్ద రివర్స్ అయ్యింది.. ఎక్సైజ్ లో భవిష్యత్తు ఆదాయంపైనా అప్పు తెచ్చారు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఈ క్రమంలో నాలుగు పెండింగ్ డీఏలకు గాను ఒక డీఏను ఇవ్వడానికి ఒప్పుకుంది. నవంబర్ 1 నుంచి ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.. దీని కోసం ప్రతి నెలా రూ.160 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ ను 180 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా ఈ చైల్డ్ కేర్ లీవ్ తీసుకునే అవకాశం కల్పించారు. అయితే, మొత్తం ఉద్యోగులకు కలిసి రాష్ట్ర రెవెన్యూలో 99.50 శాతం జీతభత్యాలకు పోతోంది అన్నారు. రూ. 51,200 కోట్లు ఉద్యోగుల జీతాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది.. దాపరికం ఏమీ లేదు, ఎవరినీ పట్టించుకోని పరిస్థితి లేదు.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ ఏడాది రూ. 51, 400 కోట్లు రాష్ట్ర ఆదాయం అయితే రూ. 51, 200 కోట్లు జీతాల రూపేణా ఇచ్చామన్నారు. మన రాష్ట్రంలో 99 శాతం రెవెన్యూ ఊఖీ కే వెళ్తుందన్నారు. రాష్ట్రాల రెవెన్యూలో కేరళ 68 శాతం, తెలంగాణ 38 శాతం, తమిళనాడు 42, కర్ణాటక 38 శాతం జీతభత్యాలకు ఇస్తోంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# భారత్-పాక్ సరిహద్దుల్లో బండి సంజయ్ పర్యటన..

(మొదటి పేజి తరువాయి)
నాలుగు లక్షల మందికి పైగా ప్రజలు నష్టపోయారు. బీఎస్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.వరదల వలన తీవ్రంగా నష్టపోయిన గురుదాస్‌పూర్ జిల్లాలో పర్యటించిన అనంతరం బండి సంజయ్ ఈ విషయమై 'ఎక్స్' వేదికగా స్పందించారు. నాంగ్లీతో పాటు సమీపంలోని సరిహద్దు గ్రామాల ప్రజలను కలుసుకుని, రైతులను పరామర్శించినట్లు తెలిపారు."కేంద్ర ప్రభుత్వం నుంచి మీరు వచ్చారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎవరూ మమ్మల్ని పరామర్శించడానికి రాలేదు" అని స్థానిక రైతులు తనతో మొరపెట్టుకున్నారని బండి సంజయ్ వెల్లడించారు.అక్కడి రైతుల ఆవేదనలో నిజం ఉందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో పరిస్థితిని పరిశీలించామని, విధి నిర్వహణ బాధ్యతాయుతమైనది అని పేర్కొన్నారు.ప్రకృతి కోపం గురుదాస్‌పూర్‌ను దెబ్బతీసిందని బండి సంజయ్ పేర్కొన్నారు. వరదల కారణంగా ఇళు దాదాపు 20 అడుగుల లోతు మునిగాయని, వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యారని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ వరదల వలన పాకిస్థాన్ పోస్టులు ధ్వంసమయ్యాయని, కానీ మన సైన్యం వరద బాధితులకు రక్షణగా నిలిచిందని కొనియాడారు. పంజాబ్ ప్రజలను కేంద్రం ఆదుకుంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
ఆదివారం19 అక్టోబర్ 2025

## గాయత్రి నగర్ ఫేస్ 2 కాలనీ అభివృద్ధి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

### -కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ ఫేస్ 2 కాలనీ నూతన కార్యవర్గం ఏర్పరచుకున్న సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి కాలనీలో అభివృద్ధి అదేవిధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్పొరేటర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, త్వరలోనే కాలనీలో ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చందన్ నాయక్, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ,ట్రెజరర్ శరత్ బాబు, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్,సుధాకర్, జాయింట్ సెక్రటరీ గణేష్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్,లీగల్ అడ్వైజర్ చంద్రశేఖర్, శంకర్,కార్యవర్గ సభ్యులు ఖాజా హుస్సే,ఏడుకొండలు, బుర్రహుద్దీన్,బాలకృష్ణ మరియు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
వికలాంగుల సదరం క్యాంపును షాద్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించుటకు కృషి చేసిన మన షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ శంకర్ ను కలిసి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియచెయ్యడం జరిగింది.షాద్ నగర్ నియోజకవర్గ వికలాంగులు,అలాగే డిఆర్డీఏ సిబ్బంది.ఇంతకు ముందు వికలాంగులు మీ.సేవలో స్లాట్ బుక్ చేసుకుంటే ఏరియా ఆస్పత్రికి కొండాపూర్ కు లేదా వనస్థలిపురం వెళ్లాల్సి ఉండేది, ఇకనుండి ఆ ఇబ్బందులు ఉండవు. ఇక్కడనే షాదనగర్ ప్రభుత్వ హాస్పిటల్ లోనే స్లాట్ బుక్ చేసుకుని హాజరు కావచ్చును.ఇది నిరంతర ప్రక్రియ,ప్రతి వారం,వారం సదరం క్యాంపు ఉంటుంది.అని అన్నారు.

## అధికారులతో కలసి భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(హయత్ నగర్):**హయత్ నగర్ డివిజన్ లోని శ్రీ దుర్గా నగర్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జలమండలి అధికారులతో అలాగే కాలనీవాసులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో మిగిలిన విధుల్లో కూడా పూర్తి స్థాయి లో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చైయాలని కార్పొరేటర్ కువిజ్ఞప్తి చైయడం తో, కార్పొరేటర్ స్పందించి శ్రీ దుర్గా నగర్ కాలనిలో పూర్తి స్థాయి లో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని జలమండలి మేనేజర్ వాహినికి వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు బీరప్ప యాదవ్, సంక్షేమ సంఘం సభ్యులు రవి గౌడ్, సత్యనారాయణ,వీర స్వామి గౌడ్,శంకర్ రావు,పుష్పలత, సావిత్రమ్మ,ధనమ్మ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

### దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణంలోని సాయి బాలాజీ వెంచర్ కు చెందిన వెంకటేశ్వర్లు అనే భక్తుడు 25 కేజీల బియ్యం అలాగే వేయి రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారికి దేవాలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్,యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, యాదగిరి,పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్, జగన్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్,శ్రీనివాస్,రమేష్, రవి,హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ సంకల్పం



ప్రజావినికిడి,(బడంగ్ పేట్):తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగింది ఆ జీవోను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ బీసీ బంద్ కు పిలుపునిచ్చిన తరుణంలో మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ చౌరస్తాలో బీసీ సంఘాలు నిర్వహించిన ర్యాలీలలో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి ఈ సందర్భంగా బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయం చేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచివేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టు ద్వారా స్టే విధించడం బాధకరమన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయం కోసం అవసరమైతే సుప్రీంకోర్టులో పోరాడి బీసీలకు 42% రిజర్వేషన్లు అందించే వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,పెద్దబావి సుదర్శన్ రెడ్డి,బండారి మనోహర్,నేనావత్ బాలు నాయక్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి,దిండు శ్రీనివాస్ గౌడ్,సుభాన్ యాదవ్, బంగారి అశోక్,రవి గౌడ్,బొల్లపల్లి కుమార్,సూర్ణగంటి విజయ్,పెద్దబావి బాబు,నయనా చారి, జెల్ల రమేశ్ గౌడ్, తిరుమల్,గిరి ముదిరాజ్,శివ కుమార్,కృష్ణ రెడ్డి, బంగారి మురళి మోహన్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సేన ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం

### 42% బిసి రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా బందుకు భారీగా తరలివచ్చిన బీసీ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల నాయకులు



**ప్రజావినికిడి,(షాబాద్):**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో బీసీ సేన మండల అధ్యక్షులు దయాకర చారి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు బర్కా కృష్ణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్ యువజన అధ్యక్షులు అజయ్ కుమార్ మండల ఉపాధ్యక్షులు వీరంపల్లి బాలరాజ్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బార్క కృష్ణ మాట్లాడుతూ, బీసీలు తమ హక్కులను కాపాడుకోవడానికి 42% బిల్లుకు మద్దతుగా బందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఆర్ కృష్ణ అన్న గత 40 సంవత్సరాలుగా బీసీ ఉద్యమంలో ఉంటూ బీసీల హక్కుల కొరకు పోరాడుతూ నేడు బిసిఐకే వేదిక చైర్మన్గా బందుకు పిలుపునివ్వడం జరిగింది ఇందులో భాగంగానే షాబాద్ మండల కేంద్రంలో దుకాణాలను బందు జయించి రాస్తారోకో నిర్వహించి ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును అమలు చేయాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మీద ఉన్నప్పటికీ ఆ పార్టీ లే బందులో పాల్గొని నిరసనలు తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. రాజ్యాధికారం వారి చేతిలో ఉన్నది కాబట్టి వారు చిత్తశుద్ధితో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రావలసిన బిల్లును అమలు చేయవలసిన బాధ్యత ఇరు ప్రభుత్వాలపై ఉందన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ బీసీలకు 33 శాతం ఉన్న రిజర్వేషన్ను 23 శాతానికి తెచ్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీది అని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గనను నిర్వహించి అన్నారు బీసీల అభ్యున్నతికి పాల్పడతామంటూనే ఈ రాష్ట్రంలో 56% ఉన్న బీసీల కు 42 శాతం రిజర్వేషన్ కల్పించి రిజర్వేషన్ కు మద్దతు పలికారు.కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రాజ్యాంగ విరుద్ధంగా ఉండడంతో బీసీ రిజర్వేషన్లను కోర్టులో వేయించి ఆ బాస్ పాలు చేస్తున్నారన్నారు మరి బీసీలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయవలసిన అవసరం ఉన్నది అది కేంద్ర ప్రభుత్వంలో కాబట్టి బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు రాష్ట్ర ప్రభుత్వం అందరూ బీసీ రిజర్వేషన్లను బీసీ బిల్లును చట్టబద్ధత కల్పించడానికి తమ కృషి చేయాలన్నారు లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ వివాదం మరో తెలంగాణ నినాదంగా మారుతుంది అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి బీసీ రిజర్వేషన్లను అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్నారు లేని పక్షంలో ఈ రాజకీయ పార్టీలకు బీసీ ఎస్సీ ఎస్టీలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన బిసి,ఎస్ సీ,ఎస్ టి,కుల సంఘాల నాయకులు భారీగా పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పాల్సిందే..

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**స్వతంత్ర భారతదేశంలో విద్యా, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో నష్టపోయింది మా బీసీ సమాజమేనని, నష్టపోయిన సమాజానికి న్యాయం దక్కాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని అలాగే బిసి రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా పెంచి రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చాలి, పార్లమెంట్లో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.
బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు ఎమ్మార్పీఎస్ పరంగా సంపూర్ణంగా మద్దతు ప్రకటించి, బంధు విజయవంతం కోసం షాద్ నగర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ధర్నాను నిర్వహించి పలు షాపులను బంద్ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన నిరసన ధర్నాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ, రిజర్వేషన్ అమలు విధానంలో తమిళనాడుకు ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా ? అని ప్రశ్నించారు.జనాభా పెరిగిన దృశ్య దేశం మొత్తం ఒకే విధానాన్ని కొనసాగించి 50% రిజర్వేషన్ల నిబంధనను తొలగించి జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు.కోర్టుల ద్వారా కేసులు వేసి సాంకేతికంగా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమంటే బీసీల నోటికాడి బుక్కను లాక్కోవడమేనని మండిపడ్డారు. న్యాయం చేయాల్సిన స్థానంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ప్రకటించడం కాదు,న్యాయపరమైన సాంకేతిక అడ్డంకులు తొలిగేలా,సమస్యకు పరిష్కారం చూపేలా పార్లమెంట్లో చట్టం చేసి తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కల్పనప్పుడే 50% రిజర్వేషన్ల నిబంధన దాటిపోయిందని, వాటికి రాని అడ్డంకి బీసీలకు ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. గ్రకుల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించేటప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు స్వాగతించాయని,7% జనాబే ఉన్న జనాభాకు,పేదరికంకి మించి రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం 50% రిజర్వేషన్లు రావాలని, ఐనా కూడా ఇప్పుడూ కల్పించే 42% రిజర్వేషన్లకు కూడా అడ్డంకులు కల్పించడం న్యాయం కాదని మండిపడ్డారు.
ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి బీసీ సమాజం అండగా ఉన్నదని,బీసీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కూడా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎంఆర్పిఎస్ క్రియాశీలకంగా కృషి చేస్తుందని,ఎస్సీ ఎస్టీ సంఘాలే కాదు పీడిత వర్గాలనంతా ఏకం చేసి 42% రాజకీయ రిజర్వేషన్లు సాధించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగభూషణ్ మాదిగ, చెన్నగల్లా శ్రవణ్ కుమార్ మాదిగ, కల్లెమల్లి బాలరాజు మాదిగ, ఎర్రోళ్ల సురేష్ మాదిగ,నాగార్కుంట మహేందర్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ,విట్యాల యాదగిరి మాదిగ, కృష్ణ మాదిగ,శ్రీశైలం మాదిగ,జోగు నరేష్ మాదిగ మాదాపురం కృష్ణ మాదిగ, గణపురం నవీన్ మాదిగ,బుద్దుల లక్ష్మయ్య మాదిగ,ఇటిక్యాల నర్సింహులు ఎమ్మార్పీఎస్నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంద్ లో భాగంగా జాతీయ రహదారి బైఠాయించిన ఎమ్మెల్యే

**పోలీసుల రంగ ప్రవేశం,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహా పలువురి అరెస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలింపు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** బిసి బంద్ లో భాగంగా షాద్ నగర్ బైపాస్ రోడ్డు దిగ్బంధనం చేసిన షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర సిపిఎం సిపిఐ కాంగ్రెస్ తదితర ప్రజాసంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి వాహనంలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇదిలా ఉండగా తెలంగాణలో బీసీ బంద్ కొనసాగుతోంది. బీసీ రిజర్వేషన్ల కోసం పిలుపునిచ్చిన బీసీ బంద్ శనివారం ఉదయం 4 గంటల నుంచే మొదలైంది. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర బీసీ సంఘాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆర్టీసీ డిపో బయట ఎక్కడికక్కడ బస్సులను బీసీ సంఘాలు నేతలు అడ్డుకున్నారు. తమ బంద్‌కు ప్రజలు సహకరించాలని బీసీ నేతలు కోరుతున్నారు. నియోజకవర్గ కేంద్రంలో మెడికల్ షాపులు, అంబులెన్సులు వంటి అత్యవసర సేవలు మినహా ఏ సేవలు కూడా అందుబాటులో లేవు. ఈ బంద్‌కు అధికార కాంగ్రెస్ పార్టీ సహా ప్రతిపక్షాలు సైతం మద్దతు తెలిపాయి. బీసీ జేఏసీ బంద్‌కు అధికార కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ బంద్‌లో పాల్గొనాలని కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బంద్‌లో అన్ని వర్గాలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# జిల్లేడు చౌదర్ గూడలో గర్జించిన బీసీ సేన

## ఏకతాటిపైకి అన్ని కుల సంఘాలు

**42 శాతం రిజర్వేషన్ వచ్చే వరకు ఎంతకైనా తెగిస్తాం**

**మా వాటా మాకు వచ్చేవరకు వదిలే ప్రసక్తే లేదు ప్యాట జయ శ్రీకాంత్**

**ప్రజావినికిడి,(జిల్లేడుచౌదర్ గూడ):** మండల కేంద్రంలో బంద్ విజయవంతం తెలంగాణ జేఏసీ ఎస్సీ ఎస్ టి బి సి మైనారిటీ అన్ని కుల సంఘాల వారు మరియు అన్ని రాజకీయ పార్టీల వారు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు బీసీ బంద్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా జాతీయ బీసీ సేన జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పేట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీసీ 42 శాతం రిజర్వేషన్ కోసం ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాలో బీసీ సేనకు మద్దతుగా వివిధ పార్టీలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు ఈ ధర్నా కార్యక్రమం చౌదర్ గూడ బస్ స్టాండ్ లో మొదలుపెట్టి అక్కడి నుంచి రాస్తారోకోగా బిసి నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి స్కూల్స్ వ్యాపార సముదాయాలు బందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందరూ మద్దతు తెలిపినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది భవిష్యత్తులో కూడా ఈ 42 శాతం రిజర్వేషన్ అమలు కొరకు అమలు జరిగే వరకు



ఇలాంటి ఉద్యమాలు మరెన్నో నిర్వహిస్తామని జయ శ్రీకాంత్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సేన మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గిరిబాబు, చౌదర్ గూడా మండల అధ్యక్షులు బోయ చెన్నయ్య ఉపాధ్యక్షులు అమృతం దామోదర్, చౌదర్ గూడా అధ్యక్షుడు పుర్రె రాజు, ఎలుక గూడా అధ్యక్షులు శ్రీకాంత్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి

## నవీన్ యాదవ్ కు అధిష్టానం భారీ మద్దతు....

**జంబో స్టార్ క్యాంపెనర్స్ జాబితాను ప్రకటించిన ఏఐసీసీ అధిష్టానం..**

**ప్రజావినికిడి,(న్యూఢిల్లీ):**
అక్టోబర్ 18, జూబ్లీహిల్స్ ఉపయోగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసం స్టార్ క్యాంపెయిన్ జాబితాను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. స్టార్ క్యాంపెనర్ లలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులతో పాటు ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి,పిసిసి అధ్యక్షుడు,ఉప ముఖ్యమంత్రి, మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్సీలు,మాజీ ఎంపీలు,మాజీ మంత్రులు, పలువురు ప్రముఖులతో కూడిన జాబితాను ప్రకటించింది. ఈ మేరకు ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపి కె.వేణుగోపాల్ కేంద్ర ఎన్నికల కమిషన్ కు వ్రాసిన లేఖను విడుదల చేశారు. స్టార్ క్యాంపెనర్లలో ఎఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ జాతీయ నాయకులు విశ్వనాథన్,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదరం రాజనర్సింహ,సంపత్ కుమార్,దుదిల్ల శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,సీతక్క ధన్సరి



అనసూయ, కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు,జూపల్లి కృష్ణారావు,వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,శ్రీహరి ముదిరాజ్,రేణుక చౌదరి, వి.హనుమంతరావు, సంపత్ కుమార్, మహమ్మద్ అజారుద్దీన్,జానారెడ్డి, షబ్బీర్ అలీ,మధు యాష్కి గౌడ్, విజయశాంతి,అంజన్ కుమార్ యాదవ్, బలరాం నాయక్, మల్లు రవి,కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్,జెట్టి కుసుమ కుమార్, దానం నాగేందర్, రాములు నాయక్, సునీత ముదిరాజ్, జెక్కిడి శివ చరణ్ రెడ్డి, ఎడవెల్లి వెంకట్ స్వామి,సి.ఎన్ రెడ్డి బాబా పసియుద్దీన్ తదితరులను అధిష్టానం స్టార్ క్యాంపెనర్లుగా నియమించింది.

# యువత,వ్యాపార రంగాలు ఎంచుకొని రాణించాలి..

**-నూకల పద్మా రెడ్డి..**







**ప్రజావినికిడి,(నాగోల్):**యువత వ్యాపార రంగాలు ఎంచుకొని వాటిల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర రెడ్డి జాగృతి మహిళా అధ్యక్షురాలు నూకల పద్మా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నాగోల్ డివిజన్ లోని పి.బి.ఆర్ కన్వెన్షన్ లో ఇంజనీరింగ్ విద్యార్థినులు ఆశ్రిత, ఐశ్వర్య లు సంయుక్తంగా ఏర్పాటుచేసిన పాప్ స్టాప్ ఎగ్జిబిషన్ ని ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఇంజనీరింగ్ చదువుతున్న ఆశ్రిత,ఐశ్వర్య చిన్న వయసులోనే ఇలాంటి ఎగ్జిబిషన్లని ఏర్పాటు చేసి మహిళలకు అన్ని రకాల జ్యువెలర్స్, డిజైనింగ్ దుస్తులను, మహిళలకు కావలసిన అన్ని రకాల వస్తువులను ఒకే చోట చేర్చి ఇలాంటి మేళాను ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా వారిని అభినందించారు. ఈ ఎగ్జిబిషన్లో 95 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేళాకు విశేష స్పందన లభించిందని 3వేలకు పైగా సందర్శకులు హాజరయ్యారని పావని రెడ్డి తెలిపారు.

**తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని**

## బంద్ లో పాల్గొన్న బిఆర్ఎస్,రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ప్రతినిధి, అక్టోబర్18,**
తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) రాష్ట్ర బంద్‌కు పిలుపు మెరకు ఎల్బీనగర్ లో బిఆర్ఎస్ పార్టీ తరపున రాష్ట్ర బంద్ లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్,ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ నాయకులు గుజ్జ సత్యం,రాష్ట్ర కార్మిక శాఖ సంక్షోభం సభ్యులు ఎన్ ఎస్ చారి,యాదవ్ హక్కుల పోరాట సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రవి యాదవ్,రఘురామ్ నేత,పాండురంగ చారి,వెంకటేష్,బీసీ అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 29న హైదరాబాద్ టెక్ సమ్మిట్




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** హైదరాబాద్ టెక్ సమ్మిట్ 2025కిబోటెక్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో "హైదరాబాద్ టెక్ సమ్మిట్"అక్టోబర్ 29న ఎఫ్‌టీసీసీఐ రెడ్ హిల్స్ హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ రషీద్ శుట్టారి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌లో ఇండస్ట్రీ నిపుణులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు,స్టార్టప్‌లు పాల్గొని తమ ఆలోచనలు, ఆవిష్కరణలు, అనుభవాలను తెలుపనున్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సారా శుట్టారి, టెక్నికల్ డైరెక్టర్ జి.కృష్ణ రాజు నాయకత్వంలో కిబోటెక్ సంస్థ ఐటీ రంగానికి కొత్త దిశగా నాంది పలకనున్నట్టు వెల్లడించారు. కిబోటెక్‌లో పనిచేస్తున్న యువ ఇంటర్న్ టీమ్ తమ జెన్ జెడ్ ఆలోచనలతో అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ సృజనాత్మకతకు నూతన నిర్వచనాన్ని ఇస్తున్నారని తెలిపారు.

# శంషాబాద్ పట్టణంలో బీసీ బంద్ విజయవంతం

**పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల అధ్యక్షులు**






**ప్రజావినికిడి,(శంషాబాద్):**తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల పిలుపుమేరకు బంద్ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీ నాయకులు మరియు ప్రజా సంఘ నాయకులు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి,మండల కార్యదర్శి నర్రగిరి,ఏఐటీయూసీరాష్ట్ర నాయకులు వనంపల్లి జైపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మంచాల మోహన్ రావు,కొనముల శ్రీనివాస్,అలాగే జిల్లా నాయకులు ముదిరాజ్ సంఘం మున్సిపల్ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్,మున్నూరు కాపు టౌన్ అధ్యక్షుడు ప్రసాద్,రజక సంఘం నాయకుడు మెట్టు అశోక్,గౌడసంఘం రాష్ట్ర నాయకులు విట్టల్ గౌడ్,ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దిలేటి మాదిగ,రమేష్ మాదిగ,భాస్కర్ మాదిగ,నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు సిద్దులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కన్వీనర్

# రజనీకాంత్ సంగాని (రజని కె. సంగాని) కి ఘన స్వాగతం..

### రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం..







**ప్రజావినికిడి,(హైదరాబాద్), అక్టోబర్ 18,**
జూబ్లీహిల్స్ గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసి లో ఘనంగా, అట్టహాసంగా నిర్వహించిన అంతర్జాతీయ మున్నూరు కాపు సమ్మేళనం నిర్వాహకులు అలాగే గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కన్వీనర్ రజనీకాంత్ సంగాని ఇటీవల ఇండియాకు వచ్చిన సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోనీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్ కాలనీలోనీ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గం మున్నూరు కాపు నేతలు ఘన స్వాగతం పలికారు.రజనీకాంత్ సంగాని కి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు పటేల్,ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్ శాలువాతో,వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ పటేల్ పూల బొకేతో ఘనంగా స్వాగతం పలికి ఆత్మీయ సమయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సత్కార కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో రజనీకాంత్ సంగాని కన్వీనర్ గా గ్లోబల్ మున్నూరు కాపుల సమ్మేళనాన్ని విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. అమూల్యమైన సమయాన్ని ఇచ్చి రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన రజనీకాంత్ సంగాని కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రజనీకాంత్ కు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కార్యవర్గానికి మరియు కుల ప్రముఖులకు సర్దార్ పుటం పురుషోత్తం రావు అభినందనలు తెలిపారు.ఎంత ఎదిగినా ఒదిగే వ్యక్తి రజనీకాంత్ అని ఈ సందర్భంగా పురుషోత్తమరావు పొగడ్తలతో ముంచెత్తారు. తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం తరపున అంతర్జాతీయ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న హరి శంకర్ పటేల్ దంపతులు, రమేష్ పటేల్ తదితరులను ఈ సందర్భంగా పురుషోత్తమరావు అభినందించారు. అమెరికాలోని వాషింగ్టన్ డిసి లో గ్లోబల్ మున్నూరు కాపు మహాసభకు హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్ పటేల్ మాట్లాడుతూ రజనీకాంత్ కన్వీనర్ గా అంతర్జాతీయ మున్నూరు కాపు మహాసభ సమ్మేళనం అట్టహాసంగా జరిగిందన్నారు. వేలాది మందికి సాంప్రదాయబద్ధంగా ఏర్పాట్లు జరిగాయని, హైందవ సాంప్రదాయానికి నిలువుటద్దంగా సమ్మేళనం జరిగిందని కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథి,అంతర్జాతీయ మున్నూరు కాపు సమ్మేళనం రూప శిల్పి, జిఎంఎ కన్వీనర్ రజనీకాంత్ సంగాని మాట్లాడుతూ గ్లోబల్ స్థాయిలో మున్నూరు కాపులను ఏకతాటి మీదికి తీసుకురావాలన్న ఏకైక లక్ష్యంతోనే అమెరికాలోని వాషింగ్టన్ డిసి లో గ్లోబల్ మున్నూరు మహాసభ నిర్వహించినట్లు తెలిపారు. అమెరికాలో స్థిర నివాసం ఏర్పరచుకున్న కుల ప్రముఖుల ఆధ్వర్యంలో తాను కన్వీనర్ గా మున్నూరు కాపు సమ్మేళనాన్ని విజయవంతంగా పూర్తిచేయడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మున్నూరు కాపులకు అన్ని రకాలుగా అండగా నిలబడాలన్న ఆకాంక్షతో తాము పని చేస్తున్నామని రజనీకాంత్ వివరించారు.28 సంవత్సరాల క్రితం అమెరికాకు వెళ్లిన తాను,వివిధరంగాలలో రాణించానని సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ తరుణంలో కుల ప్రముఖులు అందరం కలిసి భవిష్యత్తు తరం కోసం గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహాసభ నిర్వహణకు ముందు తాను హైదరాబాద్ కు రావడం జరిగిందని, అయితే అందరిని వ్యక్తిగతంగా కలవలేక పోయినప్పటికీ,లక్షలాది మున్నూరు కాపులకు మహాసభ గురించిన సందేశం అందజేయగలిగామని రజనీకాంత్ సంతృప్తిని వ్యక్తం చేశారు.తదుపరి సమ్మేళనాన్ని దుబాయ్ లో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు.ఈ మేరకు అక్కడి కుల ప్రముఖులతో చర్చలు ప్రారంభించామని వివరించారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో తనకు ఇంత ఘనంగా, అద్భుతంగా స్వాగతం పలకటం పట్ల రజనీకాంత్ సంఘాని ధన్యవాదాలు తెలిపారు.అమెరికాలో ఉన్నా,ఎక్కడ ఉన్న మీ వాడినే అని, మున్నూరు కాపుల సంక్షేమం,అభివృద్ధి గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఏకైక లక్ష్యమని సభికుల హర్షద్వానాల మధ్య రజనీకాంత్ సంగాని వెల్లడించారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల సత్యనారాయణ దీపావళి పండుగను పురస్కరించుకొని సాంప్రదాయబద్ధంగా తిరుపతి నుంచి తెప్పించిన శాలువాతో మిఠాయిల పాకెట్ తో రజినీకాంత్ సంగాని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్ది పెంటయ్య,ప్రధాన కార్యదర్శి చల్ల హరిశంకర్, కార్యనిర్వాహక అధ్యక్షులు మంగళరాపు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు (అధికార ప్రతినిధి) ఉప్పు రవీందర్, ఉపాధ్యక్షులు (అధికార ప్రతినిధి) వాసాలా వెంకటేష్, ఉపాధ్యక్షులు పర్వత సతీష్, ఉపాధ్యక్షులుఉప్పు సత్యనారాయణ కార్యదర్శి (అడ్మినిస్ట్రేషన్)ఆకుల సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శియంజాల పద్మయ్య, కార్యనిర్వహణ కార్యదర్శి బొట్టు రాం, కార్యనిర్వహక కార్యదర్శి ఇందురి తిరుపతి, కార్యనిర్వహక కార్యదర్శి పెటిక రమేష్ కార్యనిర్వహక, అధ్యక్షులు హైదరాబాద్ జిల్లా గుండ్ల పల్లి శేషగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు (న్యాయ విభాగం) నలువాలా రవీందర్, కార్యదర్శిజిల్లా కార్యదర్శి కరీంనగర్సాధనవేణి శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు, పంతులు మల్లయ్య, ఆకుల శివ,దండు వినోద్,బత్తుల కిరణ్, సీనియర్ జర్నలిస్ట్ దాదే వెంకట్ ఇతర కుల ప్రముఖులు ఆత్మీయ అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

### అప్పడే బిసిలకు రాజ్యాధికారం సాధ్యం -బంద్‌లో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్




హైదరాబాద్,**అక్టోబర్ 18(ప్రజావినికిడి)** తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

-----




# ఇంటి సమస్యకు తోడు ఆరోగ్య సమస్యలు

### బలగం మొగులయ్యకు కెటిఆర్ హామీ



హైదరాబాద్,**అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
ఇంటి స్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సందర్భంగా తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు మొగులయ్య. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# సంగుపేటలో టపాసుల గోదాంలో భారీ అగ్నిప్రమాదం



**,అక్టోబర్ 18(ప్రజావినికిడి)** అందోల్ మండలం సంగుపేట శివారులో ఏర్పాటు చేసిన కటకం వేణుగోపాల్కు చెందిన టపాసుల గోదాంలో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భారీ శబ్దంతో పేలుళ్లు సంభవించగా మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో అక్కడ పనిచేసేవారు స్థానికులు భయంతో పరుగులు తీశారు. స్థానికులు మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. గోదాంలో తగిన జాగ్రత్త చర్యలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు.

# తెలంగాణ సాధనలో టీచర్లది కీలక పాత్ర

## కల్వకుంట్ల కవిత




హైదరాబాద్,**అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
టీచర్లకు ఇవ్వాల్సిన పిఆర్‌సితో పాటు పెండింగ్ డి.ఎలను వెంటనే చెల్లించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. టీచర్ల గురించి గొప్పగా మాట్లాడే సిఎం కనీసం వారికి సమయానికి జీతాలు కూడా చెల్లిచంటం లేదని మండిపడ్డారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్(టిజెటిఎఫ్)ను కొత్తగా ఏర్పాటు చేశారు. ఫెడరేషన్ లోగోను శనివారం జాగృతి కార్యాలయంలో కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన 12 ఏళ్ల క్రితం నాటిదేనని చెప్పారు. అయితే ఇన్నాళ్లకు సమయం వచ్చిందన్నారు. జయశంకర్ సార్ నా ఫేవరేట్ టీచర్ తన ఫేవరేట్ టీచర్ ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కవిత చెప్పారు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తిలో ఆయన మనందరికీ టీచర్ మాదిరిగా అన్ని విషయాలు అర్థమయ్యేలా చెప్పారనని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో టీచర్లు కీలకంగా వ్యవహరించారని ఈ సందర్భంగా కవిత గుర్తుచేశారు. ఆనాటి ప్రభుత్వం నిర్భంధం ఉన్న సరే తెలంగాణ మ్యాప్, ప్రత్యేక క్విజ్ పోటీలు నిర్వహించి భావజాల వ్యాప్తికి కృషి చేశారని పేర్కొన్నారు. అలాంటి టీచర్ల సమస్యలపై పోరాటం చేయటం మనందరి బాధ్యత అని కవిత అన్నారు. టిజెటిఎఫ్ టీచర్ల సమస్యలపై పోరాడుతుందన్నారు. నా కొడుకు వయసు చిన్నది...ఇప్పుడే రాజకీయాలు లేవు బిసి బంద్ కార్యక్రమంలో తన కుమారుడు పాల్గొనటంపై కవిత స్పందించారు. కేవలం సామాజిక బాధ్యత నేర్పే క్రమంలోనే తన కుమారుడిని బిసి బంద్ కార్యక్రమానికి తీసుకొచ్చానని చెప్పారు. బిసిల రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తున్నామంటే తాను పోరాటంలో పాల్గొంటానని అన్నారని తెలిపారు. మన ఇంటి నుంచే సామాజిక బాధ్యత నేర్పాలనే ఉద్దేశంతోనే బంద్ కార్యక్రమానికి తీసుకొచ్చానని చెప్పారు. తన కొడుకు వయసు చిన్నది అని, ఇప్పుడే రాజకీయాలు ఏమీ లేవని చెప్పారు. ముఖ్యమంత్రి కోటరీపై కొండా సురేఖ వ్యాఖ్యలపై తానేమీ స్పందించనని కవిత అన్నారు. నా కోటరీతోనే డీల్ చేయటమే నాకు కష్టమవుతుందని... సంబంధం లేని అంశంపై ఏమీ మాట్లాడలేనని అన్నారు. కార్యక్రమంలో టిజెటిఎఫ్ అధ్యక్షులు మోరం వీరభద్రరావు, అడ్‌హక్ కమిటీ సభ్యులు ఘనపురం దేవేందర్, జాడి శ్రీనివాస్, తానిపర్తి తిరుపతి రావు, ఎం. కవిత, సుజాత, ఉపాధ్యాయులు ఈరవేణి రాజ్ కుమార్, విష్ణువర్ధన్, దుర్గములత, ఎస్ ఆర్ సతీష్ కుమార్, కే గంగరాజు, కోటగిరి గంగా ప్రసాద్, కంచరి రవికుమార్, చిట్యాల సుజాత, నాగమల్ల ఉమాదేవి, జీ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 150 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకున్న ఏపీ మహిళ!



హైదరాబాద్,**అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
తెలంగాణ రాష్ట్రంలో 150 మద్యం దుకాణాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక మహిళ దరఖాస్తు చేయడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శనివారంతో ముగిసింది. చివరి రోజు కావడంతో టెండర్లు భారీగా దాఖలయ్యాయి. శనివారం ఒక్కరోజే 30 వేలకు పైగా దరఖాస్తులు అందగా, మొత్తం సంఖ్య 90 వేలు దాటినట్లు అంచనా వేస్తున్నారు.తెలంగాణలో మొత్తం 2,620 మద్యం దుకాణాల లైసెన్సుల కోసం గత నెల 27న టెండర్ నోటిఫికేషన్ విడుదలైంది. శనివారం సాయంత్రం 5 గంటలకు దరఖాస్తుల గడువు ముగిసింది. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఈ నెల 23న డ్రా ద్వారా లైసెన్సులు కేటాయించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక మహిళ ఏకంగా 150 దుకాణాలకు దరఖాస్తు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఆమె ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ సరిహద్దు జిల్లాలకు సమీపంలో ఉన్న మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసినట్లు సమాచారం.
ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలకు చెందిన మహిళలు కూడా మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తు చేయడం విశేషంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది వ్యాపారులు, పెట్టుబడిదారులు, మహిళలు ఈ టెండర్ ప్రక్రియలో పాల్గొనడం రాష్ట్రంలో మద్యం దుకాణాలకు ఉన్న డిమాండ్‌ను తెలియజేస్తోంది.

# బిజెపి ద్వంధ్వ నీతిని వీడాలి

## బిసి బిల్లు ఆమోదంపై స్పష్టత ఇవ్వాలి: పొన్నం



హైదరాబాద్,**అక్టోబర్ 18(ప్రజావినికిడి)** రాజ్యాంగంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న భాజపాను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆమోదించినా ఎందుకు చట్టబద్దత కల్పించరని అన్నారు. బిజెపి ఇక్కడ మద్దతు ఇస్తూ..కేంద్రంలో వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. ఈ ద్వంద్వనీతిని ప్రజలు నిలదీస్తారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఇతర ముఖ్య నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బీసీ బంద్‌లో తెలంగాణ వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఇందు కోసం కుల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భాజపా రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతిచ్చి.. కేంద్రంలో మాత్రం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. దీనిపై ఆ పార్టీ నేతలు సమాధానం ఇవ్వాలన్నారు.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్దరణ చేస్తాం

## సరైన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం

## కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి



పాట్నా **అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. '1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు. మ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన
డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

# బిసి బంద్ లో రహదారి పై బైఠాయించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
బీసీల రిజర్వేషన్ కోసం తలపెట్టిన బంద్ లో భాగంగా శనివారం రోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని వెంగళరావు డివిజన్ నందు జరిగిన ధర్నా కార్యక్రమంలో భాగంగా రోడ్డు మీద బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా బందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు.రిజర్వేషనపై హైకోర్టు స్టే ఇవ్వడంలో ఎలాంటి హేతుబద్ధత లేదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పోరాడాలని,తూతు మంత్రంగా వ్యవహరించవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధు,మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు,సిరిసిల్ల భారస పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అగయ్య,ఎల్బీనగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి,చైతన్యపురి డివిజన్ భారస పార్టీ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు

## :రాజ్ కుమార్



**ఎల్బీనగర్, అక్టోబర్ 18 (ప్రజావినికిడి)**
తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.బిసి జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపు మెరకు సంపూర్ణ మధ్య తెలుపుతూ బందులో పాల్గొన్నారు.ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బందులో పాల్గొన్నారని వారు అన్నారు.ప్రభుత్వం వెంటనే 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లపై మొండి వైఖరి నశించాలని అన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలుకు ఎస్సీ ఎస్టీ బీసీలందరూ కలిసి సహకరిస్తామని బీసీ రిజర్వేషన్ లు వచ్చేంతవరకు పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి



**ఎల్బీనగర్, అక్టోబర్ 18(ప్రజావినికిడి)**
42% బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నేలపాటి రామారావు ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంద్ లో పాల్గొని వనస్థలిపురంలో నిరసన చేపట్టి ప్రధాన రహదారిపై బైఠాయించారు.కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై మొండివైఖరి ప్రదర్శిస్తుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.బీసీలను అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.బిసిలు విద్యా ఉపాధి అవకాశాల్లో ఆమడ దూరంలో ఉన్నారని తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు ఉద్యమం ఆగేది లేదన్నారు.

# బిసి రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలి




**ఎల్బీనగర్, అక్టోబర్ 18 (ప్రజావినికిడి)**
తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర బంద్‌కు పిలుపు మెరకు ఎల్బీనగర్ లో బిఆర్ఎస్ పార్టీ తరఫున రాష్ట్ర బంద్ లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ .ఎల్బీనగర్ లోని మహనీయుల కూడలిలో బిసి జేఏసీ నాయకులు నిరసన తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బందులో పాల్గొన్నారని వారు అన్నారు.ప్రభుత్వం వెంటనే 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.నిరసనకు డిజిపి అనుమతి కోరిన కూడా పలు చోట్ల పోలీసులు నిరసనను అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ నాయకులు గుజ్జ సత్యం,రాష్ట్ర కార్మిక శాఖ సభ్యులు ఎన్ ఎస్ చారి, యాదవ్ హక్కుల పోరాట సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రవి యాదవ్,రఘురామ్ నేత, పాండురంగ చారి, వెంకటేష్ మరియు బీసీ అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నేటినుండి భారత్- ఆస్ట్రేలియా వన్డే

## పెర్త్ వేదికగా జరగనున్న తొలి వన్డేరోహిత్, విరాట్ పైనా అందరి దృష్టి

## ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ షురూ.. -తొలి వన్డేకు వర్షం అడ్డంకి!





భారత్, ఆస్ట్రేలియా మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ నేడు ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో శుభ్‌మన్ గిల్ టీమిండియా వన్డే కెప్టెన్‌గా అరంగేట్రం చేయనున్నాడు. టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా ఈ సిరీస్‌లో భాగం కానున్నారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత రోకో ద్వయం మొదటిసారిగా మైదానంలోకి అడుగు పెడుతున్నారు. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఇప్పుడు శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఆడనున్నారు. గత ఏడెనిమిదేళ్లుగా కోహ్లీ కెప్టెన్సీలో రోహిత్, హిట్ మ్యాన్ కెప్టెన్సీలో కోహ్లీ ఆడారని తెలిసిందే. ఇప్పుడు గిల్ సారథ్యంలో వీరు ఆటనుండటం ప్రత్యేకత. మరోవైపు భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ, కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మధ్య స్టేడియంలో జరిగిన సుదీర్ఘ సంభాషణ క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. పెర్త్ వన్డే ప్రారంభానికి ముందు పిచ్‌పై ఇద్దరూ కలిసి మాట్లాడుకోవడం.. అందులో రోహిత్ అన్నయ్యలా సలహాలు ఇస్తుంటే.. శుభ్‌మన్ గిల్ వాటిని శ్రద్ధగా చేతులు కట్టుకుని వినడం కనిపించింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.ఆస్ట్రేలియా పర్యటన కోసం జట్టు ఎంపిక తర్వాత రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి ఆ బాధ్యతలను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించడంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ నిర్ణయం రోహిత్ శర్మను అవమానించడమేనని కొందరు అభిమానులు, మాజీ క్రికెటర్లు విమర్శించారు. అంతే కాకుండా దీని కారణంగా రోహిత్, గిల్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయనే పుకార్లు కూడా వ్యాపించాయి. అయితే పెర్త్ వేదికగా జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తొలి పోరుకు ముందు వారిద్దరి మధ్య జరిగిన ఈ సంభాషణ అటువంటి పుకార్లన్నింటికీ తెరదించింది. తొలి వన్డే కోసం రోహిత్ శర్మ ముందుగా పెర్త్ పిచ్‌ను పరిశీలించడానికి వెళ్లారు. అక్కడ భారత జట్టు పర్ఫార్మెన్స్ అనలిస్ట్ హరి ప్రసాద్ మోహన్‌తో కలిసి పిచ్ స్వభావం గురించి మాట్లాడుకుంటుండగా.. కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా అక్కడికి వచ్చారు. రోహిత్ శర్మ హరి ప్రసాద్‌తో హరిప్రసాద్ తో సంభాషణను కొనసాగిస్తూనే.. శుభ్‌మన్ గిల్‌కు కూడా పిచ్ పరిస్థితులు, ఆస్ట్రేలియా వాతావరణంలో ఎలా ఆడాలనే దానిపై కొన్ని ముఖ్యమైన విషయాలను వివరించారు.

ఈ సంభాషణలో ఇద్దరి మధ్య ఎలాంటి విషయాలు చర్చకు వచ్చాయో తెలియకపోయినా.. రోహిత్ శర్మ ఎంతో ప్రేమగా, ఓ సీనియర్ ఆటగాడిలా, మార్గదర్శకుడిలా సలహాలు ఇవ్వడం.. గిల్ వాటిని ఏకాగ్రతతో చేతులు కట్టుకుని శ్రద్ధగా వినడం చూస్తుంటే వారిద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని, బలమైన బంధం ఉందని స్పష్టమైంది. ఆస్ట్రేలియాకు బయలుదేరే ముందు కూడా వీరిద్దరి మధ్య స్నేహపూర్వక వాతావరణం కనపించింది. బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకున్న ఓ వీడియోలో రోహిత్ శర్మ శుభ్‌మన్ గిల్‌ను ఎంతో ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఆ సమయంలో రోహిత్... "అరే హీరో, క్యా హాల్ హై భాయ్?" (అరే హీరో, ఎలా ఉన్నావ్?) అని అడగడం వినిపించింది. ఇది కూడా అభిమానుల హృదయాలను తాకింది.రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌కు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత ఆయన ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. అంతేకాకుండా, ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో, రోహిత్ శర్మ ఇకపై వన్డే ఫార్మాట్‌లో మాత్రమే టీమ్ ఇండియా తరపున ఆటగాడిగా కొనసాగనున్నారు. యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు సీనియర్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి అనుభవజ్ఞుల మద్దతు లభించడం జట్టుకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కాగా పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో ఆస్ట్రేలియా జట్టుకు అద్భుతమైన రికార్డు ఉంది. కంగారూ జట్టు ఈ మైదానంలో ఇప్పటివరకు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఆస్ట్రేలియా ఇక్కడ ఆడిన మూడు వన్డే మ్యాచ్‌లలోనూ విజయం సాధించింది.భారత జట్టు ఈ మైదానంలో ఇప్పటివరకు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఆడలేదు. భారత్, ఆస్ట్రేలియా కెప్టెన్లు ఈ రికార్డును దృష్టిలో ఉంచుకుని, వర్షం ప్రభావం పడకముందే తమ ప్రణాళికలను అమలు చేయడానికి సిద్ధంగా ఉండాలి. ఏదేమైనా, వర్షం కారణంగా ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ ఉత్సాహం తగ్గే అవకాశం ఉండటంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మ్యాచ్ సమయానికి వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు అక్కడి వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. పెర్త్ వేదికగా జరగనున్న భారత్- ఆసీస్ తొలి వన్డేకు వరుణుడు అడ్డంకిగా మారే ఛాన్స్ ఉంది. మ్యాచ్ సమయానికి వర్షం కురుస్తుందని అంచనాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా వాతావరణ శాఖ నివేదిక ప్రకారం 63 శాతం వర్షం కురిసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా సమయం ప్రకారం ఉదయం 11:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే అదే సమయంలో సమయంలో వర్షం జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది.అయితే ఈ విషయంలో ఫ్యాన్స్?కు ఆనందం కలిగించే వార్త ఏంటంటే, వర్షం వల్ల మ్యాచ్ మొత్తంగా రద్దయ్యే ప్రమాదం లేదట. ప్రారంభం సమయం జల్లులు పడే అవకాశం ఉందట. అంతేకానీ మ్యాచ్ పూర్తిదా రద్దయ్యే ప్రమాదం ఏమీ లేదని తెలుస్తోంది. కాకపోతే స్వల్ప వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం అవుతుందట. ఇక ఆ తర్వాత ఏ మాత్రం వర్షం కురిసే అవకాశాలు లేవని వాతావరణ శాఖ అభిప్రాయపడుతుంది. పెర్త్ స్టేడియంలోని పిచ్ తరచుగా ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామంగా ఉంటుంది. పేసర్లకు అనుకున్నంత పేస్, బౌన్స్ లభిస్తుంది. దీన్ని ఉపయోగించుకుని బ్యాటర్లను ఇబ్బంది పెట్టాలని చూస్తారు. ముఖ్యంగా మ్యాచ్ ప్రారంభంలో ఇది ఎక్కువగా ఉంటుంది. టాస్ నెగ్గిన జట్టు బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. ఇక్కడ ఇప్పటిదాకా 6 వన్డేలు జరిగాయి. ఇందులో అత్యధికంగా ఐదుసార్లు ఛేజింగ్ చేసిన జట్టే నెగ్గింది. ఒకసారి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ గెలిచింది. ఫస్ట్ ఇన్నింగ్స్ సగటుకు స్కోర్ 172 పరుగులు కాగా, రెండో ఇన్నింగ్స్? యావరేజ్ 171 రన్స్. ఇక్కడ 259 పరుగులు అత్యధిక టాప్ స్కోర్.

### జట్లు అంచనా:

టీమ్ఇండియా జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీశ్ కుమార్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్

ఆస్ట్రేలియా జట్టు : మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కోనోలీ, బెన్ ద్వార్షుష్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమాన్, మార్నస్ లాబుషేన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్

# క్రికెట్ ప్రపంచంలో చీకటి రోజు

## పాకిస్తాన్‌పై రషీద్ ఖాన్ నిప్పులు!

పాకిస్తాన్ సైన్యం ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో జరిపిన అమానుష వైమానిక దాడుల్లో ముగ్గురు యువ క్రికెటర్ల ప్రాణాలు కోల్పోవడంతో ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ ప్రపంచం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనపై ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ కెప్టెన్ రషీద్ ఖాన్ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ చర్యను పూర్తిగా అనైతికంగా, అమానుషంగా ఆయన అభివర్ణించారు.పాకిస్తాన్ సరిహద్దు వెంబడి జరిగిన వైమానిక దాడుల్లో పౌరులు, ముఖ్యంగా ముగ్గురు యువ క్రికెటర్లు మరణించిన నేపథ్యంలో ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ.. వచ్చే నెలలో పాకిస్తాన్, శ్రీలంకతో కలిసి జరగాల్సిన ట్రై-సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. ఈ ఘటన నేపథ్యంలో నవంబర్ 5 నుంచి 29 వరకు లాహోర్, రావల్పిండిలలో జరగాల్సిన ఈ ట్రై-సిరీస్ ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు నిర్ణయంతో అనిశ్చితిలో పడింది. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ఈ దాడిని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన పిరికిపంద దాడిగా తీవ్రంగా ఖండించింది.ఈ దారుణం ఆఫ్ఘనిస్తాన్‌లోని పక్టికా ప్రావిన్స్‌లోని పౌర నివాసాలపై జరిగిన దాడుల్లో చోటుచేసుకుంది. మరణించిన ఆ ముగ్గురు యువ ఆటగాళ్లను కబీర్, సిబ్‌గతుల్లా, హారూన్‌గా గుర్తించారు. ఈ యువ క్రికెటర్లు పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలోని తూర్పు పక్టికా ప్రావిన్స్, ఉరుగున్ నుంచి షార్నా



వరకు ఒక ఫ్రెండ్లీ మ్యాచ్‌లో పాల్గొని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో, ఉరుగున్‌లో జరుగుతున్న ఓ సభను పాకిస్తాన్ సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడిలో ఆ ముగ్గురు క్రికెటర్లతో పాటు మరో 5గురు పౌరులు కూడా మరణించారు. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు దీనిని ఆఫ్ఘన్ క్రీడా సమాజానికి దాని ఆటగాళ్లకు, క్రికెట్ కుటుంబానికి తీరని నష్టంగా పేర్కొంది.48 గంటల కాల్పుల విరమణ తర్వాత మళ్లీ ప్రారంభమైన ఈ పోరాటం.. రెండు వైపులా చాలా మంది ప్రాణాలు కోల్పోవడానికి కారణమైంది. పాకిస్తాన్ వైమానిక దాడుల్లో పక్టికా ప్రావిన్స్‌లోని అర్గున్, బర్మల్ జిల్లాలోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంది. సంక్షోభాన్ని తగ్గించడానికి రెండు దేశాల ప్రతినిధులు దోహాలో చర్చలు జరుపుతున్నప్పటికీ.. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఈ దాడులు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని తాలిబాన్ తీవ్రంగా ఆరోపించింది.ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ సోషల్ మీడియా ద్వారా తన తీవ్ర దుఃఖాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన ప్రకటనలో పౌరులు, మహిళలు, పిల్లలు, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటున్న యువ క్రికెటర్ల ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా అనైతికం, అమానుషం. ఈ అన్యాయమైన, చట్టవిరుద్ధమైన చర్యలు మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించాయి. వీటిని విస్మరించకూడదు." అని రషీద్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ దాడులను తీవ్రంగా విమర్శించిన రషీద్ ఖాన్.. ఈ మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనలను అంతర్జాతీయ వేదికపై లేవనెత్తాలని డిమాండ్ చేశారు. అమాయక ప్రాణాలు కోల్పోవడానికి కారణమైనందుకు, రాబోయే మ్యాచ్‌ల నుండి వైదొలగాలని ఆఫ్ఘన్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని తాను పూర్తిగా స్వాగతిస్తున్నట్లు రషీద్ ఖాన్ సమర్థించారు. "ఈ కష్ట సమయంలో నేను నా ప్రజలకు అండగా ఉంటాను. మా జాతీయ గౌరవం ముందు ఉండాలి" అని ఆయన ప్రకటించారు. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని కెప్టెన్ రషీద్ ఖాన్ సమర్థించడంతో, అంతర్జాతీయ క్రికెట్ వేదికపై పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ సంబంధాలు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది.

# మహ్మద్ షమీ డేంజరస్ బౌలింగ్

## రంజీ ట్రోఫీలో అద్భుతంగా 7వికెట్లతో రాణింపు



భారత క్రికెట్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ, అతని ఫిట్‌నెస్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అతను గత ఏడు నెలలుగా టీం ఇండియా తరపున ఆడలేదు. అతని పేలవమైన ఫిట్‌నెస్ దీనికి కారణమని బీసీసీఐ పేర్కొంది. అయినప్పటికీ, షమీ తన ఫిట్‌నెస్‌ను కొనసాగిస్తున్నాడు. అదే సమయంలో, అతను 2025-26 రంజీ ట్రోఫీలో మొదటి రౌండ్‌లో బెంగాల్ తరపున ఆడాడు. తన డేంజరస్ బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు.2025-26 రంజీ ట్రోఫీ తొలి రౌండ్‌లో, మహమ్మద్ షమీ ఉత్తరాఖండ్‌తో ఆడాడు. అతను రెండు ఇన్నింగ్స్‌లలోనూ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో, షమీ 14.5 ఓవర్లు బౌలింగ్ చేసి 37 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. విశేషమేమిటంటే, అతను ఈ మూడు వికెట్లను కేవలం నాలుగు బంతుల్లోనే తీసుకున్నాడు. అతను తన 15వ ఓవర్ రెండవ బంతికి తన మొదటి వికెట్‌ను పొందాడు. ఫిల్ దాని తర్వాత మూడవ, ఐదవ బంతుల్లో మరో వికెట్‌ను తీసుకున్నాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో కూడా మహమ్మద్ షమీ విధ్వంసం సృష్టించాడు. అతను 24.4 ఓవర్లు బౌలింగ్ చేసి, 38 పరుగులు ఇచ్చి, నలుగురు బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేశాడు. అంటే మహమ్మద్ షమీ ఈ మ్యాచ్‌లో మొత్తం ఏడు వికెట్లు పడగొట్టాడు. దాదాపు 40 ఓవర్లు బౌలింగ్ చేయడం ద్వారా అతను తన ఫిట్‌నెస్‌ను కూడా పరీక్షించుకున్నాడు. ఈ ఫీట్ చాలా చర్చకు దారితీసింది. ఈ మ్యాచ్‌లో తన జట్టు తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ కూడా అతను. రాబోయే మ్యాచ్‌లలో షమీ తన ఫిట్‌నెస్, ఫామ్‌ను కొనసాగిస్తే, అతను టీమ్ ఇండియాకు తిరిగి వస్తాడని భావిస్తున్నారు.

# దేశీయ క్రికెట్‌లో రింకూ సత్తా

## ఆంధ్ర జట్టుపై అజేయంగా 165 పరుగులు



త్వరలో జరగబోయే కీలకమైన టీ20 సిరీస్‌కు ముందు టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ రింకూ సింగ్ దేశీయ క్రికెట్‌లో తన సత్తాను చాటాడు. కాన్పూర్‌లో జరిగిన రంజీ ట్రోఫీ ప్రారంభ మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ తరపున ఆడిన రింకూ.. ఆంధ్ర జట్టుపై అసాధారణమైన పోరాట పటిమతో అజేయంగా 165 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ మెగా ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. ఇది కేవలం యూపీ జట్టును కష్టాల నుంచి గట్టెక్కించడమే కాకుండా అక్టోబర్ 29 నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియా టీ20 సిరీస్‌కు ముందు రింకూ అద్భుతమైన ఫామ్‌ను భారత క్రికెట్ మేనేజ్‌మెంట్‌కు స్పష్టంగా చాటి చెబుతోంది.మొదట బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు 470 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీనికి బదులివ్వడంలో యూపీకి దారుణమైన ప్రారంభం లభించింది. ఒకానొక దశలో యూపీ జట్టు కేవలం 178 పరుగులకే ఐదు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఇలాంటి అత్యంత క్లిష్టమైన సమయంలో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రింకూ సింగ్ ఓపికతో, పట్టుదలతో క్రీజులో నిలబడ్డాడు. రింకూ సింగ్ దాదాపు 260కి పైగా బంతులు ఎదుర్కొని ఆంధ్ర బౌలర్ల వ్యూహాలను చిత్తు చేశాడు. రింకూ ఈ ఇన్నింగ్స్ కేవలం భారీ షాట్లకే పరిమితం కాకుండా, వికెట్‌ను కాపాడుకోవడానికి, జట్టును పతనం నుంచి నిలబెట్టడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది.రింకూ సింగ్‌కు మరో యువ ఆటగాడు విప్రజ్ నిగమ్ (42 పరుగులు) నుంచి అద్భుతమైన సహకారం లభించింది. వీరిద్దరూ కలిసి ఏడో వికెట్ కోసం 122 పరుగుల అత్యంత ముఖ్యమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.

# బాలీవుడ్ సీక్వెల్ సినిమాకు తెలుగోడు



తెలుగు దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య వైవిధ్యభరిత కథలతో టాలీవుడ్ లో పలు సినిమాలు తెరకెక్కించారు. వాటి ఫలితం అటుంచితే ఒక్కో సినిమాలో ఒక్కో వేరియషన్ చూపించారు శ్రీరామ్ ఆదిత్య. అలాంటి డైరెక్టర్ పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా నిలిచింది. ఇందుకు కారణం ఆయన బాలీవుడ్ హీరోతో సినిమా చేస్తున్నారనే ప్రచారం జోరందుకోవడమే! ఇంతకీ ఆ హీరో ఎవరు? అది ఏ సినిమా అంటే? బాలీవుడ్ స్టార్ నటుడు సన్నీ డియోల్ ఈ ఏడాది జాట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమాను తెలుగు స్టార్ డైరెక్టర్ గోపిచంద్ మలినేని తెరకెక్కించారు. ఇందులో మాస్ మసాలా, యాక్షన్ డ్రామా, లార్జర్ దెన్ లైఫ్ ఎనర్జీతో సన్నీ అభిమానులకు కన్నుల పండువగా నిలిచింది. హిందీలోనే కాకుండా తెలుగులోనూ మంచి రెస్పాన్స్ అందుకుంది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రానుందని తెలుస్తోంది. అయితే ఈ సీక్వెల్ ను తొలి పార్ట్ తెరకెక్కించిన గోపి కాకుండా దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య టేకాఫ్ చేసుకున్నారని ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం గోపి, నందమూరి బాలకృష్ణతో ఓ సినిమా చేయాలని డిసైడ్ అయ్యారు. ఈ ప్రాజెక్ట్ మొన్న దసరా పండగకే అధికారికంగా ప్రారంభం కావాల్సి ఉంది. కానీ ఎందుకో డిలే అయ్యింది. త్వరలోనే ఇది పట్టాలెక్కనున్నట్లు సమాచారం. అందుకే గోపి జాట్ సీక్వెల్ నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్ ను ఆదిత్య అందుకున్నారని తెలిసింది. భలే మంచి రోజు, శమంతకమణి, దేవదాస్, మనమే వంటి చిత్రాలతో టాలీవుడ్ లో తనదైన ముద్ర వేశారు శ్రీరామ్ ఆదిత్య. కానీ ఇవన్నీ ఫ్యామిలీ ఎంటర్టైనర్లే. పెద్దగా యాక్షన్ తో సంబంధం లేనివే. ఆయన ఇంతకముందు ఇలాంటి మాస్ ఎలిమెంట్స్, యాక్షన్ చిత్రాలను తెరకెక్కించలేదు. ఇదే ఈ సీక్వెల్‌లో ఆసక్తికరమైన అంశంగా మారింది. ఆదిత్య ఈ సీక్వెల్ ను మాస్ యాక్షన్ ఫార్ములాకే కట్టుబడి తనకు అలవాటు లేని జానర్ లో కొత్తగా ట్రై చేస్తారా? లేదా పాత ఫార్ములాతో కంటిన్యూ చేస్తారా అనేది ఆసక్తిగా మారింది.సన్నీ డియోల్ ట్రేడ్ మార్క్ పంచ్ లతో కూడిన ఈ సినిమా ఎలా ఉంటుందనే ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. ఈ జాట్ 2 గురించి సోషల్ మీడియాలో మీమ్స్ ఇప్పుడే ప్రారంభం అయ్యాయి. ఆదిత్య ఈ యాక్షన్ సినిమాను మరింత ఇంపాక్ట్ గా చూపిస్తారా? లేగా తనకు అలవాటైన ఎమోషనల్ సన్నివేశాలతో ప్రేక్షకులను భావోద్వేగానికి గురి చేస్తారా? అనేది చూడాలి. అయితే దీనిపై ఇప్పటికైతే ఎలాంటి అధికారిక సమాచారం లేదు. త్వరలోనే దీనిపై మేకర్స్ ఓ క్లారిటీ ఇచ్చే ఛాన్స్ ఉంది.

# నా శరీరానికి 119 కుట్లు పడ్డాయి...

## షాకింగ్ నిజం చెప్పిన హీరో విశాల్!



యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు విశాల్, తన ఆరోగ్యం గురించి ఒక షాకింగ్ నిజాన్ని బయటపెట్టారు. సినిమాల్లో డూప్ సహాయం లేకుండా స్వయంగా స్టంట్లు చేసే ఆయన, ఈ క్రమంలో తన శరీరానికి ఏకంగా 119 కుట్లు పడ్డాయని వెల్లడించారు. ఈ విషయం తెలిసి ఆయన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.వివరాల్లోకి వెళితే... విశాల్ త్వరలో 'యువర్స్ ఫ్రాంక్లీ విశాల్' పేరుతో ఒక పాడ్‌కాస్ట్ ప్రారంభించబోతున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను ఇటీవల విడుదల చేశారు. ఈ ప్రోమోలో ఆయన మాట్లాడుతూ... "ఇప్పటి వరకు నేను సినిమాల్లో డూప్‌ను చూడలేదు. నా శరీరంలో నూట పంతొమ్మిది కుట్లు ఉన్నాయి" అని తెలిపారు. సినిమాల పట్ల, ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల పట్ల ఆయనకున్న అంకితభావానికి ఈ మాటలే నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉండగా, విశాల్ ఇటీవలే చిత్ర పరిశ్రమలో 21 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. 2004 సెప్టెంబర్ 10న విడుదలైన 'చెల్లమే' చిత్రంతో ఆయన నటుడిగా అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. తన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులు, గురువు యాక్షన్ కింగ్ అర్జున్, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, మీడియా మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అభిమానుల ప్రేమ, ప్రోత్సాహమే తనను నడిపిస్తున్న బలమని విశాల్ పేర్కొన్నారు.వ్యక్తిగత జీవితానికి సంబంధించి, విశాల్ త్వరలోనే నటి సాయి ధన్షికను వివాహం చేసుకోబోతున్నారు. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కొత్త ప్రయాణాలు ప్రారంభిస్తున్న విశాల్, తన పాడ్‌కాస్ట్ ద్వారా మరెన్నో ఆసక్తికర విషయాలు పంచుకుంటారని అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# దీపాల వెలుగుల్లో రకుల్,,

ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పొడుగు కాళ్ళ సుందరి పంజాబీ బ్యూటీ అయినటువంటి రకుల్ ప్రీత్ సింగ్ కి పేరు ఉండేది. ఈ హీరోయిన్ తెలుగులో సందీప్ కిషన్ సరసన నటించిన వెంకటాద్రి ఎక్స్ప్రెస్ హిట్ కొట్టడంతో ఆ తర్వాత ఈమెకు తిరుగేలేకుండా పోయింది. ఒక్క హిట్ తో రకుల్ ప్రీత్ సింగ్ దశ మొత్తం తిరిగిపోయింది. అలా వరుసగా మహేష్ బాబు, రామ్ చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ ఇలా వరుస పెట్టి స్టార్ హీరోల సరసన జత కట్టింది. అంతేకాదు స్టార్ హీరోలతో చేసి సౌత్ లో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పేరు తెచ్చుకుంది. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మకి ఈ మధ్యకాలంలో అవకాశాలు ఎక్కువగా రావడం లేదు. కొన్ని సినిమాలు చేసినా కూడా అవి ఏవి హిట్ కాకపోవడంతో కాస్త వెనకబడిపోయింది అని చెప్పుకోవచ్చు. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన ఫోటోల ద్వారా ట్రెండింగ్ లోకి వచ్చింది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ మిరమిట్లు గొలుపే వెలుగుల కాంతిలో ఓ తారాజువ్వలా వెలిగిపోతోంది. దివాళి పండగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది హీరోయిన్లు ట్రెడిషనల్ డ్రెస్సుల్లో ఫోటోలకు ఫోజులిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఫ్యాషన్ కి అనుగుణంగా ఉండే లేటెస్ట్ డ్రెస్ ధరించి ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయడమే ఫీలింగ్ లైక్ ఏ పటాకా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ కి సంబంధించిన ఈ తారాజువ్వలాంటి ఫోటోలు సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్ లోకి వచ్చేసాయి. చుట్టూ లైటింగ్ తో రకుల్ ప్రీత్ సింగ్ అందాలు అద్భుతంగా మెరుస్తున్నాయి. ముఖ్యంగా రకుల్ ప్రీత్ సింగ్ మెడలో వేసుకున్న డైమండ్ హారం ఈమె అందాన్ని మరింత హైలెట్ చేసింది. చేతులకు బ్యాంగిల్స్, రింగ్స్ ధరించడమే కాకుండా చేతిలో డ్రెస్ కి మ్యాచింగ్ లో ఉండే చిన్న హ్యాండ్ బ్యాగ్ తో లుక్ ని కంప్లీట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ చూసిన చాలా మంది నెటిజన్లు దీపావళి పండగ మొత్తం రకుల్ ప్రీత్ సింగ్ చుట్టే ఉంది అంటూ కామెంట్స్ పెడుతున్నారు. రకుల్ ప్రీత్ సింగ్ పర్సనల్ ప్రొఫెషనల్ కెరియర్ విషయానికి వస్తే.. ఈ ముద్దుగుమ్మ గత ఏడాది బాలీవుడ్ నిర్మాత అయినటువంటి జాకీ భగ్నానీని పెళ్లి చేసుకొని ప్రస్తుతం పూర్తిగా ముంబైకే పరిమితం అయిపోయింది. అలాగే సౌత్ లో కూడా అంతగా ఆఫర్స్ రాకపోవడంతో రకుల్ అక్కడే సెటిల్ అయినట్టు తెలుస్తోంది.




# బన్నీ కంటే ముందు చరణ్ తోనే..

మైత్రీ మూవీ మేకర్స్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఒకవైపు పాన్ ఇండియా అంటూ పెద్ద సినిమాలను లైన్ లో పెడుతూనే మరోవైపు మీడియం రేంజ్ అలాగే చిన్న సినిమాలతో కూడా సక్సెస్ కొడుతున్నారు. ఇక వాళ్లు నిర్మించిన లేటెస్ట్ చిత్రం 'డ్యూడ్' బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌తో దూసుకుపోతోంది. ఈ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో, నిర్మాత నవీన్ యెర్నేని ఒక బిగ్ అప్‌డేట్‌ను వదిలారు. అది 'డ్యూడ్' గురించి కాదు, టాలీవుడ్ మొత్తం ఎదురుచూస్తున్న ఒక క్రేజీయెస్ట్ కాంబినేషన్ గురించి. ఈ ఒక్క క్లారిటీతో, సోషల్ మీడియా మొత్తం షేక్ అవుతోంది.?గత కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో, ఫ్యాన్స్‌లో ఒకే ఒక్క ప్రశ్న చక్కర్లు కొడుతోంది. "పుష్ప 2' తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటి?" చాలామంది సహజంగానే అది బన్నీ 'పుష్ప 3' అయి ఉంటుందని ఫిక్స్ అయిపోయారు. ఆ యూనివర్స్‌ను ఆయన అంత త్వరగా వదలరని బలంగా నమ్మారు. ఈ గ్యాప్‌లో రకరకాల రూమర్లు కూడా వినిపించాయి.?అయితే, ఈ కన్ఫ్యూజన్‌కు, రూమర్లకు 'డ్యూడ్' సక్సెస్ మీట్ వేదికగా ఫుల్‌స్టాప్ పెట్టారు నిర్మాత నవీన్ యెర్నేని. "సుకుమార్ గారి తదుపరి చిత్రం 'పుష్ప 3' కాదు, అది రామ్ చరణ్‌తోనే ఉంటుంది" అని కుండబద్దలు కొట్టారు. ఈ ప్రకటనతో మెగా ఫ్యాన్స్‌లో ఒక్కసారిగా అనుమానాలు బ్లాస్ట్ అయ్యాయి. 'పుష్ప 3' కచ్చితంగా ఉంటుందని, కానీ చరణ్ సినిమా తర్వాతేనని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందనే దానిపై కూడా నవీన్ పూర్తి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' సినిమా చేస్తున్నాడు. "ఆ సినిమా షూటింగ్ పూర్తయ్యాక, వచ్చే ఏడాది (2026) ఏప్రిల్ లేదా మే నెలలో రామ్ చరణ్, సుకుమార్ ప్రాజెక్ట్ షూటింగ్ మొదలవుతుంది" అని నవీన్ తెలిపారు. దీంతో, ఈ సినిమాపై ఒక అధికారిక టైమ్‌లైన్ కూడా వచ్చేసింది.?రామ్ చరణ్ సుకుమార్ కాంబో అనగానే అందరికీ 'రంగస్థలం' గుర్తొస్తుంది. చరణ్ కెరీర్‌లోనే ఒక ల్యాండ్‌మార్క్‌గా, నటుడిగా అతన్ని మరో మెట్టు ఎక్కించిన ఆ కల్ట్ క్లాసిక్ తర్వాత, మళ్ళీ ఈ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయడానికి ఇద్దరూ సిద్ధమవుతున్నారు. ?మొత్తం మీద, ఈ ఒక్క ప్రకటనతో సుకుమార్ నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై ఉన్న సస్పెన్స్‌కు తెరపడింది. 'పుష్ప 3' కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు కాస్త వెయిటింగ్ తప్పకపోయినా, అంతకుమించిన పవర్ ప్యాక్డ్ ప్రాజెక్ట్ రాబోతోందనే ఆనందం ఇప్పుడు అందరిలోనూ కనిపిస్తోంది.

# సినిమా ఇండస్ట్రీలో ఓపిక ఎంతో అవసరం..వెంకటేష్..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
సినిమా ఇండస్ట్రీలో రాణించాలంటే ఓపిక చాలా అవసరమనిదోమలపల్లి వెంకటేష్,అన్నారు.సినిమా లో గాని సీరియల్స్ లో గాని అవకాశాలు రావాలంటే ఇండస్ట్రీ పెద్దలతో అనుకువగా అందరితో కలివిడిగా ఉంటూ ఉంటే ఎదో ఒక రోజు మనకు అవకాశాలు వస్తాయి అని అదే నమ్మకంతో ఈ రోజు నేను మెరుపు కలలు సీరియల్ లో నటిస్తున్నాను అంటే నా ఓపిక నా సహనమని వెంకటేష్ అంటున్నారు.నల్గొండ జిల్లా, దీపకుంట గ్రామస్తుడు, దోమలపల్లి వెంకటేష్,ఈtv మెరువు కలలు సీరియస్ లో తన అద్భుతమైన క్యారెక్టర్ తో అందరిని మెప్పిస్తున్నాడు.సినిమా ఇండస్ట్రీలో లో అంచలు అంచాలుగా ఎదుగుతూ,తనని ఆదర్శంగా తీసుకోని కొత్తవాళ్ళకిఇన్స్పిరేషన్ గా నిలుస్తున్నాడు.

# రామ్ గోపాల్ వర్మపై రాజమండ్రిలో కేసు



వివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచే ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు గాను ఆయనతో పాటు సదరు కార్యక్రమ యాంకర్‌పై కూడా రాజమండ్రిలో కేసు నమోదైంది. హిందూ ఇతిహాసాలు, దేవతలు, భారత సైన్యంతో పాటు ఆంధ్రులను కించపరిచేలా వర్మ మాట్లాడారని ఆరోపిస్తూ ఈ ఫిర్యాదు దాఖలైంది.వివరాల్లోకి వెళితే, రాజమండ్రికి చెందిన న్యాయవాది, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్.. రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా యాంకర్ కూడా ఉద్దేశపూర్వకంగానే వర్మను వివాదాస్పద ప్రశ్నలు అడిగి ప్రోత్సహించారని ఆరోపించారు. వర్మ చేస్తున్న ఇలాంటి పనుల వెనుక విదేశీ టెర్రరిస్టుల హస్తం ఉండవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613